

హైదరాబాద్ వార్త

# పది పరీక్షలకు ఏర్పాట్లు

## నిర్దిష్టమైన ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్

- మార్చి 18నుంచి ఏప్రిల్ 2వరకు పదోతరగతి పరీక్షలు
- పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఈవో రోహిణి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: మార్చి 18నుంచి ఏప్రిల్2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పద్బందీగా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మార్చి 28నుంచి ఏప్రిల్ 2వరకు జరిగే పరీక్షల్లో ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 361(రెగ్యూలర్ 348, ప్రైవేట్ 12)పరీక్ష కేంద్రాల్లో 76575మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిలాన్ల వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అసవరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అంతేకాకుండా పరీక్షా కేంద్రాల నుంచి జబాబు పత్రాలను పకడ్బందీగా తీసుకెళ్లేందుకు పోస్టల్‌శాఖ సహకరించాలని దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సమయానికి చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి పరీక్షా సమయం కన్నా ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గార్జెట్స్ ఎవరికి కూడా అనుమతి లేదని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జె.నర్సింగరావు, బి.నరసింహా, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, పిఎస్ జరీన్ హుస్సేన్, డిఎం,ఆర్టీసి డాక్టర్ సుధామాధవి, పివో శ్రీనివాస్‌రెడ్డి, బాపురావు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానామెట్ స్థలాలు ఖతం!

## ప్రభుత్వ భూమిలో ఆకాశ హర్మ్యాలు

హైటెక్‌సిటీలో బరితెగించిన భూబకాసురులు ■ అక్రమాలకు అండగా జిహెచ్‌ఎంసి, రెవెన్యూ అధికారులు

**రెండేళ్లక్రితం ఎకరం 55కోట్లు ధర పలికిన ఆ ప్రభుత్వ స్థలాలు ప్రస్తుతం పరాధీనమవుతున్నాయి. జిహెచ్‌ఎంసి, రెవెన్యూ వ్యవస్థలు నిద్ర నటిస్తుండడంతో వందలకోట్ల రూపాయల విలువచేసే ప్రజల ఆస్తులు పందికొక్కులపాలవుతున్నాయి. హైటెక్‌సిటీ, హైటెక్స్ మధ్యన అత్యంత ఖరీదుచేసే ఈ స్థలాల ఆక్రమణను గతంలో ప్రభాతవార్త వెలుగులోకి తీసుకురాగా వెనక్కి తగ్గిన భూబకాసురులు మళ్లీ బరితెగించారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ శాఖల అండతోనే అత్యంత విలువైన స్థలాలలో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం చివరి రోజుల్లో మొదలైన ఈ ఆక్రమణల పర్వం ఇప్పటికీ నిరాటంకంగా కొనసాగుతున్న ఉదంతం వివరాల్లోకి వెళితే...**

సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వేనెంబరు 41లో మొత్తం 205 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఇందులో సింహభాగం గురుకుల్‌ట్రస్టు ఆధీనంలోకి వెల్లింది. మరో 72 ఎకరాల స్థలాన్ని 1963,64 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వం పేద,మాజీ సైనిక కుటుంబాలకు వ్యవసాయం కోసం కేటాయించింది. ఇందులో 41/6 సర్వేనెంబరులోని కేవలం 5 ఎకరాలకు తప్ప మిగతా 67 ఎకరాల భూమి అన్యాక్రాంతం కావడం, వారసులు లేకపోవడం వంటి కారణాలతో 2007లో అప్పటి శేరిలింగంపల్లి తహసిల్దార్ దివంగత కలెక్టర్ రమామణి ఈభూములపై సమగ్ర సర్వే నిర్వహించి మొత్తం భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది.

**'ప్రభాతవార్త' కథనంతో వెనక్కితగ్గి..** ఖానామెట్ సర్వేనెంబర్ 41/12,41/13లలోగల వందల కోట్ల విలువైన అసైన్డ్ భూమిలో కొందరు అక్రమార్కులు మోసపూరితంగా జిహెచ్‌ఎంసి నుంచి అనుమతులు పొంది భారీ భవనాలు నిర్మిస్తుండగా 2017లో ఈవిషయమై ప్రభాతవార్త 'ఖానామెట్ ప్రభుత్వ స్థలాలకు రెక్కలు' అంటూ ప్రధాన శీర్షికన వార్త వెలువరించింది. దీంతో అప్పటి కలెక్టర్ వెంటనే స్పందించి నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులకు ఉత్తరం రాయడంతోపాటు ఇక్కడ జరుగుతున్న పనులను అడ్డుకోవాలని తహసిల్దారుకు ఆదేశాలు జారీ చేశారు. అయినా అప్పటి తహసిల్దారు తిరుపతిరావు నామమాత్రంగా అక్రమాలను అడ్డుకోవడంతో నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ విషయమై శేరిలింగంపల్లి ప్రభుత్వ స్థలాలకు 'తిరుపతి గుండు' అనే శీర్షికన తిరిగి అక్రమాలను వెలుగులోకి తేవడంతో రంగారెడ్డి జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ అదేరోజు సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ జరుగుతున్న భవన నిర్మాణాలను నిలుపుదల చేయించి ప్రభుత్వ స్థలంగా బోర్డులు పాతించారు. అయితే ఇటీవల ఎన్నికలకు కొన్ని నెలల ముందే సిరిసిల్ల నుంచి శేరిలింగంపల్లికి తహసిల్దారుగా వచ్చిన శ్రీనివాసరావు పుణ్యమాని ఖానామెట్ భూముల్లో ఆక్రమణలు మళ్లీ ఊపందుకున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పాటైన కొద్దిరోజులకే లెక్కలేని అవినీతి ఆరోపనలు ఎదుర్కొంటున్న శ్రీనివాసరావును ఇక్కడి విధుల నుంచి తప్పించగా ఇప్పటికీ నూతన తహసిల్దారు బాధ్యతలు చేపట్టకపోవడం కబ్జాదారులకు వరంగా మారింది. మరోవైపు ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన జిహెచ్‌ఎంసి అధికారులు దగ్గరుండి కబ్జాదారులకు సహకరిస్తుండడంతో ఆగమేఘాలపై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**అంతర్జాతీయ సంస్థలకు కేటాయించాలి..** గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2017లో సర్వేనెంబరు 41/14లోని 25ఎకరాల భూమిని టిఎస్ఐఐసి ద్వారా వేలంవేయగా అరబిందో ఇన్‌ఫ్రా ఈ స్థలాన్ని రూ.500కోట్లకు కొనుగోలు చేసింది. రెండేళ్ల క్రితం ఇదే సర్వేనెంబరులోని మరో 15 ఎకరాలను ఐదు ప్లాట్లుగా విభజించి వేలం వేయగా రూ.730కోట్లు వచ్చాయి. ఇందులో ఒక ప్లాటు ఏకంగా ఎకరం 55కోట్లు పలకడం అప్పట్లో సంచలనమైంది. అప్పటి ప్రభుత్వం ఎలాంటి వివాదాలు లేని ఖాళీగావున్న ప్రభుత్వ స్థలంపైనే దృష్టిపెట్టి అయినకాడికి వేలం వేసుకొని అన్యాక్రాంతమవుతున్న అసైన్డు భూములను పట్టించుకోకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. ఇక్కడ నిజమైన లబ్దిదారుల భూములు తప్ప మిగతా స్థలాన్ని ఆధీనంలోకి తీసుకొని అప్పట్లో టిడిపి ప్రభుత్వం కేటాయించినట్లుగా హైటెక్స్,హెచ్ఐసిసి వంటి అంతర్జాతీయ సంస్థలకు కేటాయిస్తే హైదరాబాద్ ఖ్యాతి మరింతగా విస్తరిస్తుందని స్థానికులు కోరుతున్నారు.



ఖానామెట్ ప్రభుత్వ భూమిలో అడ్డగోలుగా నిర్మితమవుతున్న ఆరంతస్తుల భవనం

**అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటాం**
**తహసీల్దారు వెంకారెడ్డి**

ఖానామెట్ సర్వేనెంబరు 41/12, 41/13లలో కొనసాగుతన్న అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటానని శేరిలింగంపల్లి నూతన తహసీల్దారుగా నాలుగురోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన వెంకారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధితో తెలిపారు. శేరిలింగంపల్లిలో ప్రభుత్వ స్థలాలు, చెరువు కుంటల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలంటూ తమకు ప్రభుత్వం నుంచి నిర్దిష్టమైన ఆదేశాలు న్నాయని ఆమేరకు తాము కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.

# సంపాదన పేరుతో బురిడీ

## డబ్బు డిపాజిట్ చేసి.. టాస్కు పూర్తి చేయండి

- రోజూ వేలల్లో సంపాదించవచ్చునంటూ బురిడీ
- ఈజీ మని, పార్ట్‌టైం జాబ్‌ల అంటూ మెసేజ్‌లు
- అమాయకులను నమ్మించి లక్షల్లో డబ్బులు వసూలు
- డిపాజిట్ చేసుకుని టాస్కులు ఇస్తున్న వైనం
- మొదటగా ఇచ్చినట్లే ఇచ్చి.. ఆతర్వాత మొత్తం కాజేస్తున్న కేటుగాళ్లు
- ప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న పోలీసులు

**లాటరీ గెలిచారంటే నమ్మొద్దు..** ఫోన్ చేసి మీకు ఫలానా లాటరీలో కోట్లు వచ్చి పడ్డాయి. ప్రాసెసింగ్ ఫీ,కస్టమ్ తదితర వాటికి కొంత డబ్బు పంపించాలని చెబితే..ఖచ్చితంగా మోసం అని గుర్తించండి. వారు దశలవారిగా మీ నుంచి డబ్బును వసూలు చేస్తారు. ముందుగా మీదేశంలో లాటరీ టికెట్‌లు కొనే అనుమతి ఉందా.అసలు లాటరీ టికెట్ మీరు కొన్నారా లేదా అని నిర్ధారించుకోండి. మీరు అసలు టికెట్ కొన్నా,ఎవరు మీకు గిఫ్ట్ ఎవరు ఇవ్వరని గుర్తుం చుకోండి. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీబ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచార వంటి విషయాలను అడిగినప్పడు ముందుగా అడిగేవారి రెసిడెన్సియల్స్, పూర్వాపరాలు చూడండి. అసలు మీకు ఎవరు? ఎందుకు ఫోన్ చేశారు ? నా ఫోన్ నంబర్ మీకు ఎవరిచ్చారు అని ప్రశ్నలు అడగండి వారిచ్చిన సమాధానాలు సంతృప్తిగా లేకున్నా. వారితడబడ్డా వారికాల్ డిస్కనెక్ట్ చేయడం మంచింది.





హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: ఫలానా కంపెనీలో పెట్టుబడులు పెడితే రెట్టింపు ఇస్తాం. ఫలానా షేర్లుకొంటే పదిరెట్ల లాభం వంటి ఆకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఈజీ మనీకి అర్రులు చాచవద్దు. ఏదేని సంస్థలో పెట్టుబడి పెట్టాలనున్నప్పుడు లేదా షేర్లు కొనుగోలులో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఆకంపనీనిజంగా ఉందా. సదరు ప్రకటన ఎవరిచ్చారు. షేర్ మార్కెట్‌లో పెట్టబడులు రిస్క్‌తో కూడుకున్నవి కావున ఎవరూ మీకు ఊరిక లాభాలు ఇవ్వరని గ్రహించాలి. ప్రముఖ కంపెనీలలో ఫ్రాంచైజీలలో పెట్టుబడులని ఫోన్‌లు చేసి ఊరించి ముందుగా తమ ఖాతాలలో అందినంత డబ్బులు వేసుకుంటారు.ఆతర్వాత ఫోన్ ఆతర్వాత ఫోన్ చేసినా సమాధానం కరువవుతుంది. ఇలా ఇటీవల నగరంలో సైబర్‌నేరగాళ్ల సంఖ్య పెరిగిపోతుంది. పార్ట్‌టైం ఉద్యోగాలు, ఈజీ మనీ అంటూ సామాన్యుల నుంచి అందినంకాడికి దోచుకుంటు న్నారు. ఫోన్, ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా ముందుగా బాధితుడిని అప్రోచ్ అయ్యి ఆతర్వాత వారితో సంభాషించడంతోపాటు నమ్మేవిధంగా కొంత డబ్బు వేస్తున్నారు ఆతర్వాత లక్షల్లో డిపాజిట్ చేయించుకుని జెండా ఎత్తేస్తున్నారు. ఇలాంటి మోసాలు ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్నాయి. ఈనేపథ్యంలో సైబర్ నేరగాళపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**టాస్క్‌పూర్తి చేస్తే.. డబ్బు సంపాదన**

గూగుల్‌టాస్క్ పూర్తిచేస్తే లక్షల్లో డబ్బు సంపాదించవచ్చునని నమ్మించి యువకుడిని బురిడీ కొట్టించిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నరేష్ అనే యువకుడికి ఈనెల 15న గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా పరిచయం అయ్యారు. టెలిగ్రామ్‌లో కొన్ని టాస్కులు పూర్తి చేస్తే డబ్బులు సంపాదించవచ్చునని నమ్మించారు. అలెగ్జాండ్రా పేరుతో టెలిగ్రామ్ చాటింగ్ చేస్తూ కొన్ని టాస్కులు ఇచ్చారు. ప్రారంభంలో కొన్నిడబ్బులు డిపాజిట్ చేయడం, టాస్కులు పూర్తి చేసిన వెంటనే కొంత డబ్బు తిరిగి ఇవ్వడం మరింత ఎక్కువ డిపాజిట్‌లు చేయడం ప్రారంభించారు. మూడురోజుల్లో రూ.81వేలు డిపాజిట్ చేసిన అనంతరం మరో మూడున్నర లక్షలు పంపించాలని లేకుంటే అప్పటిదాకా పెట్టిన డబ్బు మొత్తం పోతాయంటూ బెదరించారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన నరేష్ బుధవారం బంజారాహిల్‌స పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పార్ట్‌టైం జాబ్ పేరుతో మహిళను మోసం**

పార్ట్‌టైం జాబ్‌కోసం చూస్తున్న మహిళను సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టింది డబ్బులు కాజేసి ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ..బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 14లోని శ్రీ వెంకటేశ్వర నగర్‌లో నివాసం ఉంటున్న బి.నాగమల్లేశ్వరి అనే మహిళకు ఇటీవల ఇంట్లో ఉండే పార్ట్‌టైం ద్వారా డబ్బులు సంపాదించవచ్చంటూ వాట్సాప్ ద్వారా ఓమెసేజ్ వచ్చింది. దానిలో లింక్ ఓపెన్ చేయగా టెలిగ్రామ్ ఛానెల్ ద్వారా రూ.500 నుంచి 2000 దాకా సంపాదించవచ్చని, ఇచ్చిన టాస్క్‌లను పూర్తి చేయాలంలి సూచించారు. చెప్పిన ప్రకారం రూ.500 చెల్లించి టాస్క్‌లను పూర్తి చేయడంతో ముందుగా రూ.1950 పంపించారు. నాలుగైదు సార్లు ఇదే విధంగా డబ్బులు రావడంతో పలుదఫాలుగా రూ.76,178 వారు సూచించిన అకౌంట్‌కు పంపించారు. చెప్పిన టాస్క్‌లు పూర్తిచేసినా లాభం రాకపోవడంతోపాటు ఎఆదాయపు పన్నుకింద మరోరూ.10వేలు పంపించాలని కోరడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా తాను సైబర్ మేసగాళ్ల చేతిలో మోసపోయినట్లు తేలింది. దీంతో మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### నెక్‌నాంపూర్‌లో వైభవంగా

# సమక్క-సారక్కల జాతర



నెక్‌నాంపూర్‌లోని సమ్మక్క-సారక్క ఆలయం వద్ద కిటకిటలాడుతున్న భక్తులు

నార్సింగి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని నెక్‌నాంపూర్‌లో ఉన్న "సమ్మక్క-సారక్క" జాతీర తొలి రోజు వేడుకలు వైభవంగా జరిగాయి. పుర ప్రముఖులు, భక్తజనులంతా కలిసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. వందలాది మంది భక్తజనులు తలంటు స్నానాలు చేసి, తలపై బోనాలు పెట్టుకొని సమ్మక్క-సారక్క జీవిత విశేషాలను తెలిపే పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఆలయానికి చేరుకున్నారు. కోరిన కోరికలు తీరిన భక్తజనులు అమ్మవార్ల గద్దెల ముందు సాకలు పట్టి, మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న సమక్క-సారక్కల జాతరకు ఏటేటా భక్తజనం పెరుగుతూ వస్తుందని పుర ప్రముఖులు, కౌన్సిలర్ పద్మారావ్, జయరాజ్, ధన్‌రాజ్ తదితరులు తెలిపారు. మేడారం జాతరకు పోలేని భక్తజనులు అచ్చం అక్కడిలాగే నెక్‌నాంపూర్ లోని అమ్మవార్ల వద్ద జరిగే పూజల్లో పాల్గొని తరిస్తారు. శివసత్తుల పూనలు, పోతురాజుల ఆహాకారాలు, తొట్టెల ఊరేగింపులు భక్తజనులను భక్తిసాగరంలో ముంచి తేల్చాయి. మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, మంచిరేవుల, లంగర్‌హౌస్, ఇబ్రహీంభాగ్, గోల్కొండ, షేక్‌పేట్ ప్రాంతాలకు చెందిన భక్త జనులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

### తల్లి మందలించిందని

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



మృతిచెందిన బానోతు జశ్వంత్ (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: కళాశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చిన కుమారుడిని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన ఇంటర్ విద్యార్థి ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మునుగూరు పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన బానోతు కుమారి తన ఇద్దరు కుమారులు బానోతు కార్తీక్, బానోతు జశ్వంత్(17)లతో కలిసి నగరానికి వచ్చి గచ్చిబౌలి పరిధిలోని పిజెఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. కుమారి స్థానికంగా కురగాయాల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, పెద్దకుమారుడు కార్తీక్ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమారుడు జశ్వంత్ రాయదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. కాగా జశ్వంత్ రోజుమాదిరిగానే మంగళవారం కళాశాలకు వెళ్లి రెండు గంటల అలస్యంగా సాయంత్రం 6.30కు ఇంటికి వచ్చాడు. దీంతో కుమారి జశ్వంత్‌ను మందలించింది. అనంతరం ఇద్దరు కుమారులతో కలిసి రాత్రి భోజనం ముగించి ఇంట్లోనే నిద్రించారు. బుధవారం ఉదయం 4.30 గంటలకు కుమారి తన పెద్దకుమారుడు కార్తీక్‌ను తీసుకొని గుడిమల్కాపూర్ కూరగాయాల మార్కెట్‌కు కూరగాయాల కోసం వెళ్లగా ఇంట్లో జశ్వంత్ ఒంటరిగా ఉన్నాడు. కుమారి ఉదయం 7.15 గంటలకు ఇంటికి తిరిగి రాగా, తలుపు తీసేందుకు ప్రయత్నించగా, లోపలి నుంచి గడియపెట్టి ఉంది. ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో వెంటిలేటర్ నుంచి ఇంట్లోకి చూసిన కార్తీక్‌కు ఇంట్లో ఉన్న సీలింగ్ ప్యాన్‌కు చీరతో ఉరివేసుకొని జశ్వంత్ కనిపించాడు. దీంతో చుట్టుప్రక్కల వారి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి వెళ్లగా అప్పటికే జశ్వంత్ మృతిచెందాడు. దీంతో స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**పోలీస్ శాఖకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలి** | నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి 3లో

### జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్‌కి

# కేంద్ర ప్రభుత్వం రాయితీలు

## ఎంఎస్ఎంఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వి సుధీర్‌కుమార్





ఎంఎస్ఎంఈ కార్యాలయం



కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్‌కి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతోపాటు రాయితీలను అందిస్తున్నట్లు బాలానగర్‌లోని ఎంఎస్ఎంఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వి సుధీర్ కుమార్ తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు యూనిట్ ఉన్నటువంటి వారుఐసీ. ఎంఎస్ఎంఈ.జీవోవీఇన్ వెబ్‌సైట్‌లో అంతర్జాతీయ ప్రదర్శనకు దేశంలో జరిగే ప్రదర్శనలకు మై ఎంఎస్ఎంఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాలానగర్‌లోని కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ(ఎంఎస్ఎంఈడీ) లో వివరాలకు 9966294645 ఎ.లో న్ నెం బ ర్ నంప్రదించవచ్చని తెలిపారు. అనేక ప్రోత్సహకాలు ఉన్నాయని అయితే ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కోసం రిజిస్ట్రేషన్ అయిన అసోసియేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఔత్సాహికుల కోసం కేంద్ర ప్రభుత్వం రాయితీలతోపాటు ప్రోత్సాహకాలతను అందిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈడీ ద్వారా ప్రభుత్వ ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో రాణివచవ చ్చని తెలిపారు. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ నుంచి ధృవ పత్రాలు పొందేందుకు రూ. 25000, ఎక్స్‌పోర్ట్ ఇన్సూరెన్స్ ప్రీమియం రూ.10000, ధృవపత్రాలు పొందేందుకయ్యే ఖర్చులో 75శాతం అందచేస్తున్నట్లు తెలిపారు. ఎగుమతి రంగంలోకి వచ్చే వారిని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నట్లు, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవా లని, పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి సలహాలు, సూచనలతోపాటు ఎగుమతి రంగాల్లో వచ్చే వారికి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లోని ప్రదర్శనల్లో స్టాల్ ఏర్పాటుకు రూ.3లక్షలు, విమాన చార్జీలు రూ.1.5లక్షలు, ఉత్పత్తుల రవాణ కోసం రూ.50000, తమ ఉత్పత్తులను ప్రదర్శనకుగాఉ పారిశ్రామికవేత్తలకు రూ.2.50లక్షలు రీయంటర్స్‌మెంట్ తదితర ఎన్నో ప్రోత్సహకాలు ఉన్నట్లు తెలిపారు. ఎంఎస్ఎఇఈ నుంచి జీరో డిఫెక్స్, జీరో ఎఫెక్ట్ సర్టిఫికెట్ తీసుకుని అంతర్జాతీయ ప్రదర్శనలకు వెళ్ళే వారికి అదనంగా రూ.50000 నుంచి రూ.1.50లక్షల ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు. కవాడిగూడలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్‌నుంచి కూడా కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందవచ్చని తెలిపారు. ఔత్సాహికులకు ఎంఎస్ఎంఈడీలో ఎక్స్‌పోర్ట్ మార్కెటింగ్‌పై శిక్షణతోపాటు కాంపోజిట్ మెటీరియల్ పరిశ్రమల స్థాపనకు గాను శిక్షణ ఇస్తున్నట్లు వినియోగించుకుని ఔత్సాహికులు దరఖాస్తు చేసుకుంటే దేశీయ, అంతర్జాతీయ ప్రదర్శనలతోపాటు రాయితీలు లబ్ధిపొందవచ్చని తెలిపారు. ఔత్సాహికులకు సలహాలు, సహకారం కోసం బాలానగర్‌లోని ఎంఎస్ఎంఈడీలో ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటేషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఎంఎస్ఎంఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వి.సుధీర్‌కుమార్ తెలిపారు.

## డిజైన్లు నచ్చాయంటూ నగలతో ఉడాయింపు

### జూబ్లీహిల్స్ పిఎస్ పరిధిలో ఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: డిజైన్లు నచ్చాయంటూ నగలు తీసుకుని మోసం చేసిన వ్యక్తులపై జూబ్లీహిల్స్ పిఎస్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే..జూబ్లీహిల్స్‌లోని టిబెరుమాళ్ జ్యువెల్లరీ షాప్‌లో బెంగళూరుకు చెందిన వ్యక్తులు షాపింగ్ చేవారు. నగలు నచ్చాయని మరోసారి పరిశీలించి ఇస్తామని రూ.85లక్షల విలువైన ఆభరణాలను తమ వెంట తీసుకెళ్ళారు. తిరిగి ఇవ్వకపోవడంతో ఆజ్యూవెలర్స్ సంస్థ ప్రతినిధులు పోలీసులను ఆశ్రయించారు. అయితే నగలు తీసుకెళ్లిన వారు సంస్థకు తెలిసిన వారు కావడంతోనే ఇచ్చామని బాధితులు తెలిపారు.

## విద్యతోపాటు అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


చింతల్ కార్పొరేటర్ మహ్మద్ రషీదా బేగం మహ్మద్‌రఫిని సత్కరిస్తున్న దృశ్యం

**కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21 ప్రభావార్త: విద్యార్థులను విద్యతోపాటు అన్ని విభాగాలలో చైతన్యవంతుల్ని చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా బేగం మహ్మద్‌రఫి అన్నారు. చింతల్ డివిజన్ ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ సిల్వర్‌జూబ్లీ వేడుకలు మహరాజా గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అతిథులు ట్రస్మా మేడ్చెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేశ్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ సమీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన సిల్వర్‌జూబ్లీ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ట్రస్మా తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల సమర్థ నాయకత్వంపైనే దేశభవిషత్ అధారపడి వుందన్నారు. ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ సమీర్ అహ్మద్ మాట్లాడుతూ ఉత్తమవిద్యా ప్రమాణాల అమలుకు ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ ప్రత్యేక కేంద్రంగా గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ క్రీడల విభాగం చైర్మెన్ అసదుద్దీన్, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాకాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మెన్ హుస్సేన్, జిహెచ్ఎంసి మైనార్టీసెల్ చైర్మెన్ షేక్ అర్షద్, ఎం.బి.టి. అధికారి అమ్జదుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## భూగర్భ జలాల వినియోగంపై పన్ను విధించొద్దు : ఎమ్మెల్యే లాస్య


బోర్ నీళ్లపై పన్నులు విధించకూడదని కంటోన్మెంట్ బోర్డు సిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లాస్య నందిత, మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: బోర్‌వెల్స్ నియంత్రణ, నిర్వాహన పేరిట బోర్‌వెల్స్‌కు మీటర్లు బిగించి పన్నులు వసూల్ చేయాలని కంటోన్మెంట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు ఎమ్మెల్యే లాస్య నందిత బుధవారం బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. బోర్ వెల్స్ నీటి వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శ కాలపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేసిఆర్ ప్రజలందరికి ఉచిత మంచినీటిని అందించారన్నారు. బోర్ నీటికి కానీ, తాగునీటిని కానీ పన్నులు విధించకుండా ఉచిత మంచినీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బోర్డు పరిధిలో అమలు చేయాల్సివస్తుందని సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తెలుకుంట సతీష్ గుప్త, కిరణ్, సాయి పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం

సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-దేశాన్ని కాపాడుకుందాం, ఇవిఎంలు వద్దు-బ్యాలెట్ ముద్దు, బిసి, ఓబిసి, మైనార్టిలకు రాజ్యాధికారంలో రిజర్వేషన్‌లు కల్పించాలని అనే నినాదంతో ప్రజలంతా ముందుకు రావాలని డా.బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రాజలింగం, పి.జగన్నాథం పిలుపునిచ్చారు. బయం నీడలో భారతీయ బడుగు బలహీన వర్గాల బ్రతుకులు వద్దని, ధర్మం, ఆధర్మం అనే ముసుగులోని మూఢ నమ్మకాల్లో బానిస బ్రతుకులు వద్దని ఆయన సూచించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మనుస్మృతి వర్ణ వ్యవస్థలో ఈ సూద్రుల జీవన విధానం దారుణంగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలుగా ఉన్న మనం మనుషులుగా సమనత్వ విలువలతో ఆత్మగౌరవంగా బ్రతుకుదామని వారు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మన జీవన విధానాన్ని లిఖిత పూర్వకంగా నేటి రాజ్యాంగం ద్వారా మనకు సమానత్వ విలువలు, హక్కులు కల్పించిన డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు.

## అధికార భాష అయిన తెలుగును పరిరక్షించాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: అధికార భాషగా తెలుగును ప్రకటించినప్పటికీ అది క్షేత్రస్థాయిలో అమలుకు నోచు కోవటం లేదని, ప్రభుత్వం చిత్తశుద్ధి తో తెలుగు భాషను పరిరక్షించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలుగు భాసా సాహితీవేత్తలైన దాశరథిరంగా చార్యులు, కళోజి, డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి మహనీయులను స్మరించుకుంటూ వారి పేర్లమీద స్మారక అవార్డులను తెలుగు భాష కోసం పాటుపడుతున్న సాహితీ మూర్తులకు అందచేయాలని కోరారు. ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ట్యాంక్‌బండ్‌పై సాహితీ వైభవానికి ప్రతిరూపంగా కళామతల్లికి, తెలుగుజాతికి సేవలు చేసిన వారి విగ్రహాలను, తెలుగు వెలుగుల కళామూర్తుల ప్రాంగణాలను నిర్మించటం జరిగిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఘాట్ కూడా శిధిలావస్థకు చేరిందని, వెంటనే ప్రభు త్వం స్పందించి, కళాప్రాంగణాలకు, ఎన్టీఆర్ ఘాట్‌కు మరమ్మత్తులు చేయించి, పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, యాదగిరిరావు, రాజు పాల్గొన్నారు.

## వినాయక మండపం స్టేజ్ తొలగింపు



గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి 21ప్రభాతవార్త: ఫుట్ పాత్ అక్రమణ పేరుతో జిహెచ్ఎంసి సిబ్బంది ఆరు దశాబ్దలుగా కొనసాగుతున్న గణేష్ మండప స్టేజ్‌ను నేలమట్టడం చేయడంతో స్థానిక బస్తీవాసులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోగ్గులకుంట ప్రధాన రోడ్డులోని ఫుట్ పాత్ సమీపంలో కొద్ది సంవత్సరాలుగా,స్థానిక బస్తీవాసులు,యువక్ సంఘ్ ఆద్వర్యంలో గణేష్‌ఉత్సవాలు,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అధ్యక్షులు పి.ఎల్. రాబసన్స్,ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి డిఎల్ జ్ఞానేశ్వర్,శివానంద్,జేమ్స్‌లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వ్యక్తి అక్రమంగా నాలుగు అంతస్థుల భవనం నిర్మాణం చేపడుతున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు.ఈవిషయానికి స్థానిక కార్పొరేటర్ ఓంప్రకాష్‌బిస్వా,గోషామహల్ నియోజకవర్గం కన్వీనర్ కృష్ణలతోపాటు నగర మున్సిపల్ కమీషనర్ రోనాల్డ్‌రోస్‌కు విన్నవించినట్లు చెప్పారు.కూల్చివేసిన వినాయక మండపం స్టేజ్‌ను తిరిగి పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

## పాడైన పవర్ బోర్ వెల్స్‌ను రిపేర్ చేయించాలి



డిఎంసికి వినతిపత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎ.వినోద్‌కుమార్ తదితరులు

బేగంబజార్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: రానున్న వేసవి కాలంలో నేపథ్యంలో గోషామహల్ నియోజక వర్గం పరిధిలోని పాడైన పవర్ బోర్ వెల్స్‌ను రిపేర్ చేయించాలని గన్‌ఫౌండ్రి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎ.వినోద్ కుమార్ కోరారు. ఈ మేరకు గోషామహల్ నియోజకవర్గం, జిహెచ్ఎంసి సర్కిల్14 డిప్యూటి మున్సిపల్ కమీషనర్ విద్యాధర్‌ను కలిసి నియోజకవర్గంలో పాడైపోయిన బోర్‌వెల్స్‌ను మరమ్మత్తులు చేయించాలని వినతి పత్రం సమర్పించారు.అందుకు ఆయన స్పందించి రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా పాడైన పవర్‌బోర్‌వెల్స్‌ను మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిమాన్ పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: వేసవి కాలం ఆరంభంలోనే మధ్యాహ్నం విపరీతమైన ఎండలు మండిపోతున్నాయని పలు ప్రధాన కూడళ్ల వద్ద 'దాహం' తీర్చుకుందామంటే ఎక్కడ చలివేంద్రాలే లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు మంచినీరు చలివేంద్రాలు లేక దప్పిక తీర్చుకునేందుకు శీతల పానీయాలను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలు ఆరంభంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ముందు ముందు ఇంకెంత వరకు ఎండలు మండుతాయోనని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పలు సేవా సంస్థల వారు, రాజకీయాలకు చెందిన వారు ప్రజల దాహం తీర్చేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛంద సేవా సంస్థల వారు, ఎలాంటి రాజకీయ పార్టీలవారైనా చలివేంద్రాలపై దృష్టిసారించి కొంతవరకైనా దాహం తీర్చేందుకు ముందస్తుగా అడుగేయాలి.

## కాలుష్య నివారణకు పర్యావరణాన్ని కాపాడాలి : చంద్రశేఖర్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్విరాన్ మెంటల్ ప్రొటక్షన్ కమిటీ ప్రతినిధులు చంద్రశేఖర్, యాదయ్య, మల్లేశ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: నేటి సమాజంలో మానవాలికి జరుగుతున్న ఆరోగ్య, అనారోగ్య పొల్యూషన్‌లతో ప్రజలు పలురోగాల బారిన పడుతున్నారని ఎన్విరాన్ మెంటల్ ప్రొటక్షన్,బయో డిజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎల్.చంద్రశేఖర్ రావ్,రాష్ట్ర అధ్యక్షుడు గందమాల యాదయ్యలు తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ పికెట్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణకై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వచ్చే 31న సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలుష్యం వల్ల పర్యా వరణం కలుషితం అయి మానవాళి మనుగడకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోత్కూర్ మల్లేశ్, ప్రతినిధులు కె.బి.నర్సింగ్‌రావ్, అప్పా రావ్, మహేశ్, శ్యామెల్ లక్ష్మణ్‌రావ్ పాల్గొన్నారు.

## నామినేటేడ్ పదవులలో అవకాశం కల్పించాలి

**వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన కడమంచి ముత్తయ్య**

సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఒక వైపు అర్థశతాబ్ధంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే మరొక వైపు బెడ బుడగ జంగాల ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న తనకు నామినేటేడ్ పదవులలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బెడ బుడగ జంగాల వెల్ఫేర్ అసోసియేషన్ నేత కడమంచి ముత్తయ్య పార్టీ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముత్తయ్య మాట్లాడుతూ తాను పార్టీకి, పేద ప్రజలకు అందించిన సేవలను పార్టీ అధిష్టాన వర్గం గుర్తించి తెలంగాణ ప్రభుత్వంలో నామినే టేడ్ పదవులలో అవకాశం కల్పించాలని వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పార్టీ తనకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నానని అయన అశాభావం వ్యక్తం చేశారు.

## డిప్యూటి మేయర్‌ను శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసిన నూతన డిసి సుభాష్ రావు



తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ సర్కిల్ నూతన డిప్యూటీ కమీషనర్‌గా ఇటీవల పదవీభాధ్యతలను స్వీకరించిన సుభాష్ రావు బుధవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిసికి డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సంగీతానికి పెద్దపీటవేసి, శృతిలయలు నేర్పిన దర్శక యశస్వీ కళాతపస్వీ విశ్వనాథ్

చిక్కడపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఐదు దశాబ్దాలుగా చిత్రసీమపై చెరగని ముద్రవేసిన 'కళాతపస్వీ' విశ్వనాథ్ అభినందనీయులు అని దూరదర్శన్ విశ్రాంత అధికారి విజయదుర్గ, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. రిషి మ్యూజికల్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో కళాతపస్వీ కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా 'ఆనతినీయరా హరా' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేతలు యోగిత అక్కిరాజు, ప్రభంజన్ అక్కిరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విజయదుర్గ, వంశీ రామరాజు మాట్లాడారు. ప్రశస్తమైన సినిమాలను సృష్టించి తెలుగు సినిమాకు గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిన కళాదర్శకుడు విశ్వనాథ్ అని, ఆయనకు జాతీయస్థాయిలో తెలుగు సినిమా స్థాయిని రెపరెపలాడించారని, ఆయన నిర్మించిన 60 చిత్రాల్లో ఎన్నో గొప్ప అవార్డులను, రివార్డులను సొంతంచేసుకున్నారన్నారు.


బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డులో కార్పొరేటర్ తలారి చంద్రశేకర్‌తో కలిసి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

## భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.. కన్నుల పండువగా జరిగిన "ద్వాదశ జోతిర్లింగాల" మహాపడిపూజ**


వట్టినాగులపల్లిలో జరిగిన ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయని రాజేంద్రనగర్ శాసన సభ్యులు తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట మండలంలోని వట్టినాగులపల్లి గ్రామంలో "ద్వాదశ జ్యోతిర్లింగాల" మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది స్వాములు, భక్త జనుల జయ జయ ధ్వనుల మధ్య, సురేష్ గురు స్వామి చేతుల మీదుగా ఈ పడిపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వట్టినాగులపల్లి మొత్తం జ్యోతిర్లింగాల విశిష్టతను తెలిపే భక్తిగీతాలాపనతో మారుమ్రోగిపోయింది. ఈ వేడుకలలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఓ వైపు ఆధునికత, మరోవైపు ఆధ్మాతికత రెండింటిని ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే స్వామి మాలలు వేసి మండలం రోజుల పాటు కఠిన నియమాలను ఆచరిస్తూ, భక్తి,శ్రద్ధలతో పూజలు చేయడం శుభ పరిణామమన్నారు. భక్తిమార్గమొక్కటే మనకు ముక్తిని ప్రసాదిస్తుందని, సర్వ విద్యలు సర్వేశ్వరుడిని చేరడానికే ఉపయోగపడాలన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ భగువాన్‌సింగ్, పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 6.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులు


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

కొంపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మానవాళి మనుగడకు విఘాతం కలిగిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారి గంజాయి విక్రయాలు చాపకింద నీరులా విస్తరిస్తోంది. కాలేజికి వెళ్ళి చదువుకోవల్సి యువకులు గంజాయి మత్తులో జోగుతుండడం ఆందోళన కలిగిస్తుంది. మత్తు పదార్థాలకు బానిసలవుతున్న యువత తమ జీవితాలను చేజాతులా నాశనం చేసుకుంటున్నారు. నిజాంపేట్‌లో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా కలిసి ముగ్గురు యువకులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.2,15,000 విలువగల 6.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వారిని విచారించగా ఒరిస్సా నుండి తెచ్చిన యువకుడు స్థానిక యువకులకు విక్రయించారని, నిజాంపేట్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో రోజువారి కూలీలకు, విద్యార్థులకు అమ్ముతున్నట్లు తెలుసుకున్నారు. ఒరిస్సాకు చెందిన రోహిత్ మచ్చ (19), కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌కు చెందిన భోగి దుర్గ ప్రసాద్, బొల్లారం యాప్రాల్ పరిధి కౌకురుకు చెందిన పరదేమ్ ఉమేష్‌లను అరెస్టు చేశారు. వీరిపై గతంలో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డిపిఎస్ నమోదయినట్లు దర్యాప్తులో తేలింది.

## నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే కాలేరు


ట్రాఫిక్ సమస్యపై సీఐతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

హైదరాబాద్ ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : గొల్నాక డివిజన్‌లో జైస్వాల్ గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ మొదట్లో నిర్మిస్తున్న ముఖద్వారానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై భూమిపూజ చేశారు.

**జైస్వాల్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర**

గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాద యాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి కోరిన విధంగా డ్రైనేజీ,సిసి రోడ్లు మొదలైన ఇబ్బందులకు పరిష్కారాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఛే నంబర్ రూట్‌లో తిరుమల హోటల్ వరకు వెళ్లి యూటర్న్ సంబంధిత ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి అంబర్‌పేట ట్రాఫిక్ సిఐ లెనిన్ బాబుతో మాట్లాడి పలు సుచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,ప్రసన్న ,యాదవ్ రెడ్డి, రాఘవ్ గౌడ్,మధుసూదన్ చారి,తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన ఎంఆర్ఓలు..** అంబర్‌పేట ఎమ్మార్వోగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన వీరా బాయి,డిప్యూటీ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ హాజీ మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## బైకు దొంగతనాలకు పాల్పడుతున్న యువకులు అరెస్ట్

ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న యువకులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మెహిదీపట్నంకు చెందిన మహ్మద్ సమీర్ (20), షేక్ అల్తాఫ్ (20) లు బైకులను దొంగిలించి, వాటిని స్క్రాప్‌గా చేసి హుమాయునగర్‌కు చెందిన పంచర్ షాప్ వ్యాపారి మహ్మద్ ఓమేర్ (42), మలక్‌పేటకు చెందిన స్క్రాప్ వ్యాపారి శేఖర్ (36) లతో కలసి అమ్మేవారు ఈ క్రమంలో వారు గత నాలుగురోజుల క్రితం దోమలగూడలోని ట్యాంక్‌బండ్‌పై నున్న ఏజీఎస్ బైక్ సర్వీస్ గ్యారేజి తాళం పగుల కొట్టి బైకులు దొంగిలించారు. ఎం. గణేష్ అనే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీఐ శ్రీనివాసరెడ్డి, డీఐ ఎం.వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఎస్ఐ శ్రీగిరి శ్రీకాంత్, క్రైం టీం ఖలీల్, వంశీ, ఉదయ్‌లు విశ్వసనీయమైన సమాచారం మేరకు సమీర్, అల్తాఫ్, ఒమేర్, శేఖర్‌లను అరెస్ట్ చేసి విచారించగా దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు బైకులు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. దొంగిలించిన బైకులను పార్టులుగా విప్పదీసి, స్క్రాప్ చేసి అమ్ముతున్నారని, వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్న వారిని గౌరవించడం మంచి సంప్రదాయం

**మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి**


కాచం సత్యనారాయణ గుప్త-కాచం సుష్మ దంపతులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21 ప్రభావార్త: సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించుకోవడం అభినందనీయమని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'అనురాగ దంపతుల పురస్కారం-2024 ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ పురస్కారాలను కాచం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త-కాచం సుష్మ, రాజ్‌పేట ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజపేట ఆంజనేయులు-రాజపేట సుజాత, ధార్మిక సేవా పరాయణులు సాంబ నాదేశ్వర్-సాంబ సునీత, ఆగమశాస్త్ర కోశిధులు సముద్రాల విజయసారథి-సముద్రాల మాధవి, విద్యావేత్త డాక్టర్ ఇ.రుద్రరాజు వెంకటకవి-ఇ.సుమతి దంపతులకు పురస్కారాలను అందించారు. రంగస్థలనటులు, యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆత్మీయ అతిథులుగా సామాజికవేత్త డాక్టర్ కొత్త కృష్ణవేణి, శ్రీనివాస్, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు హారతి సామ్రాట్ శివనరసింహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు. కాచం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్న వ్యక్తి కాచం సత్యనారాయణ గుప్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సప్తస్వరమాధురి నిర్వహణలో లలితారావు ఆధ్వర్యంలో గాయనీ గాయకులు చంద్రతేజ, డాక్టర్ టి.వి.రావు, సుదర్శన్ నిర్వహించిన సినీసంగీత విభావరి అందరిని అలరించింది.

## రైల్వే హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది రక్తదానం


రక్తదానం చేస్తున్న వారితో రైల్వే నర్సింగ్ సిబ్బంది

మెట్టుగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ రైల్వే నర్సెస్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మెట్టుగూడలోని రైల్వే హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సాటి మనిషి ప్రాణాలను కాపాడేందుకు హాస్పిటల్లోనే ఒక బ్లడ్ డోనర్స్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించి అవసరమైన వారికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సిబ్బందైన అనిసెంట్, అజిలాల్, బినోజ్, జుమోన్, దీపక్ తధితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా.నిర్మల, ఎఎన్ఓ అంజలి బాయి, అసోసియేషన్ ఆఫ్ రైల్వే నర్సెస్ ఆఫ్ ఇండియా(ఏఆర్ఎన్ఐ) అధ్యక్షురాలు ఆర్ల రేణుక, రాజక్‌కుమార్, సెక్రటరీ అమృత తదితరులు పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బందిని అభినందించారు.


తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు

## మాజీ గవర్నర్‌కు సన్మానం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : ప్రపంచ తెలుగు భాషా దినోత్సవం అక్షరయాన్ సందర్భంగా అమీర్‌పేట హరితప్లాజాలో జరిగిన వేడుకల్లో మహారాష్ట్ర మాజీ గౌవర్నర్ విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ సీనయర్ నాయ కులు పరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, భానుతేజాలు శాలువలతో సత్కరించారు.


తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా సయ్యద్ అజ్మతుల్లా హుసేని పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఇక్బాల్

## మల్లాపూర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి...ఎమ్మెల్యే బిఎల్ఆర్



పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**నాచారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్థానిక ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు జలమండలి అధికారులు సతీష్, మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్ ఆమోదం



సిబ్బందికి యూనిఫాం అందిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న, కమిషనర్ రవీందర్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన బుధవారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. 2023-24 సవరించి అంచనాలు, 2024-25 అంచనా బడ్జెట్‌పై సభ్యులు చర్చించి ఆమోదించడం జరిగింది. 35.41 కోట్ల ఆదాయం, 35.22 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ఆమోదించారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి యూనిఫాం, సబ్బులు, నూనెలను ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌ఛైర్మన్ సంఘార్‌రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## బడుగుల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే సుధీర్‌కుమార్ కృషి చిరస్మరణీయం : పుటం



సుధీర్ కుమార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల నాయకుడు, ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే పుంజాల సుధీర్‌కుమార్ చిరస్మరణీయుడని గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ చైర్మన్ సర్దార్ పుటం పురుషోత్తంరావు పేర్కొన్నారు. పీఅండ్‌టి కాలనీ చౌరస్తాలో సుధీర్‌కుమార్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకుని నాయకులు బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం నవీన్ పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొట్ల శ్రీనివాస్‌పటేల్, బద్దుల వెంకటేష్ యాదవ్, బిబినేపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, పులిపాటి త్రివేదిపటేల్, తోట రాజుపటేల్, అరె క్రాంతి, చక్రం నాగరాజు, మాలి కరుణాకర్, ఎడ్ల శివ, ఎక్క రమేష్, మామిడి అశోక్, పుటం విజయేందర్, చిరంజీవి వెంకటేశ్వర్లు, బండారి శ్రీనివాస్, మేకల అంజయ్య, అంబటి శ్రీలక్ష్మి, కాసాని వేణుగౌడ్, మూలా విగ్నేష్, ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ట్రెజరర్‌గా రమేష్

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ట్రెజరర్‌గా రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర బాధ్యతలు అప్పగించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన తనకు రాష్ట్ర స్థాయిలో పదవి రావడం గర్వకారణమన్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఎస్సీ మోర్చా ట్రెజరర్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కొండేటి శ్రీధర్, బండి సంజయ్ కుమార్, బంగారు శృతి, బోసుపల్లి ప్రతాప్, బొక్క నర్సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలు తలెత్తకుండా చర్యలు : అబ్రార్



నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్న అబ్రార్

**మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ప్రజలకు ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని చంచల్‌గూడ, కాలడేరా, అక్బర్ టవర్స్, చాదర్‌గాట్ తదితర ప్రాంతాల్లో నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా ఉండడంతోపాటు లోఓల్టేజీ సమస్యల పరిష్కారంకోసం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు బదులుగా 160 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : ప్రిన్సిపల్ సుధాకర్



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్ ప్రిన్సిపల్ నాచం సుధాకర్ పేర్కొన్నారు. చాదర్‌ఘాట్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్మినార్ మండల ఉప విద్యాశాఖాధికారి నెహ్రూబాబు, ఎస్సీ కార్పొరేటర్ సిజిఎం ఆనంద్, ఎస్ఐ కృష్ణమోహన్ తదితరులు విచ్చేసారు. ప్రదర్శనలో విద్యార్థులు మాజీ ప్రధానులు, ప్రధాని మోడి, ఇతర నాయకుల తోపాటు స్వతంత్ర్య సమరయోధులు, సుమారు 210 వేషధారణలు ధరించి వారి గురించి చక్కగా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి పాటుపడ్డవారితోపాటు, దేశ సేవకు అంకితమైన వారికి గురించి విద్యార్థులకు తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగాతీర్చిదిద్దడానికి ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యారాలు బిల్‌కుస్ ఫాతిమా, అధ్యాపకులు కృష్ణమోహన్, హనుమాన్లు, రవీందర్‌రావు, ఫాతిమా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ కో-ఆపరేటివ్ బ్యాంకు సేవలు ప్రశంసనీయం: డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి



ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** జాతీయబ్యాంకులకు ధీటుగా ప్రైవేటు బ్యాంకులు ఖాతాదారులకు విశేష సేవలు అందించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్-జిల్లెలగూడ ప్రధాన రోడ్డులోని పల్లె పాండు భవనంలోనున్న ది గాయత్రీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో బ్రాంచి మేనేజర్ యెద్దు శివచంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ హాజరయ్యారు. ఈ సందర భంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన బ్యాంకు ఖాతాదారుడైన నల్లగొండ ధన్‌రాజ్ భార్య నల్లగొండ జ్యోతికి ప్రమాద బీమా సౌకర్యం కింద రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విక్రంరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం హర్షణీయమన్నారు. జాతీయ బ్యాంకుల కంటే ప్రైవేటు బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి పేరు సంపాదించాలని ఆయన సూచించారు. మృతి చెందిన ఖాతాదారుల కుటుంబాలను బీమా ద్వారా ఆదుకుంటున్న గాయత్రీ బ్యాంకును విక్రంరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎనుగుల అనిల్‌యాదవ్, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్, బ్యాంకు సీనియర్ ఆఫీసర్ అల్లి రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్రకు స్వాగతం పలకాలి : శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్ర గురువారం సాయంత్రం 6 గంటలకు మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాకు చేరుకుంటుందని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి తెలిపారు. ఈ యాత్రలో ముఖ్యఅతిథులుగా ఎంపి డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు విచ్చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల, కార్యకర్తలు, అనుబంధ మోర్చాల వారు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై విజయ సంకల్ప యాత్రకు స్వాగతం పలికి విజయవంతం చేయాలని శంకర్‌రెడ్డి కోరారు.

## 24 నుంచి లక్ష్మీనగర్ శ్రీ షిర్డీసాయి బాబా మందిరం 22వ వార్షికోత్సవం



శ్రీ షిర్డీసాయి బాబా మందిరం

**సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లోని శ్రీ షిర్డీసాయి బాబా మందిరం 22వ వార్షికోత్సవం, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అష్టమ వార్షికోత్సవాన్ని ఈ నెల 24వ తేదీ శనివారం నుంచి 26వ తేదీ సోమవారం వరకు ఘనంగా నిర్వహించనున్నారు. 24వ తేది గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన, అఖండ దీపారాధన, మండపారాధన, గణపతి మూలమంత్ర హోమము, శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి హోమము, శ్రీ సాయిదత్త హోమము, శ్రీమహాలక్ష్మి హోమము, నవగ్రహ హోమము, పూర్ణాహుతి, శ్రీసిద్ధ మంగళ స్తోత్రం 108 సార్లు పారాయణం, భజన కార్యక్రమం, 25వ తేదీ ఆదివారం బాబా వారి నిజపాద స్పర్శ దర్శనము, అష్టోత్తర శత వెండి కలశాలతో సాయినాథుడికి క్షీరాభిషేకము, పుష్పసారము, పన్నీరుతో అభిషేకము సాయంత్రం శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించి సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యారు ్థలు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని దిల్‌సుక్‌నగర్ బ్రాంచ్ జోనల్ అడ్మిన్ ఇంఛార్జిస్ ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్ఎం వలీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 522 మార్కులతో జాతీయ స్థాయిలో ప్రీతమ్‌రెడ్డి 5వ ర్యాంకు, 573 మార్కులతో లక్ష్మీప్రసన్న 8వ ర్యాంకు, 510 మార్కులతో ప్రదీప్ 45వ ర్యాంకు సాధించారని వివరించారు. మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థ యొక్క అకాడమిక్ ప్రణాళిక, అత్యుత్తమ బోధనా విధానం వల్లే ఈ ర్యాంకులు సాధించడానికి దోహదం చేసాయన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకాడమిక్ ఇంఛార్జిలతోపాటు ప్రిన్సిపల్ ఆంజనేయరెడ్డిలు అభినందించారు.

## రూ.36లక్షలతో కమ్యూనిటిహాల్ రెండవ అంతస్తు నిర్మాణ పనులు : పరమేశ్వర్‌రెడ్డి



మంజూరైన నిధుల పత్రాన్ని అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పాత రామంతాపూర్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటిహాల్ అధనపు అంతస్థు నిర్మాణానికి రూ.36 లక్షల మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటిహాల్ రెండో అంతస్థు కోసం మంజూరైన నిధుల పత్రాన్ని స్థానికులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు సుర్వి మురళీగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, సందీప్, అంబేద్కర్ సంఘం నేతలు ముత్యాల జంగయ్య, అరూరి అనంద్, కుమార్, జంగయ్య, బాబురావు, ఈశ్వర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైస్‌చైర్మన్ హరితధనరాజ్‌పై కౌన్సిలర్ల అవిశ్వాస తీర్మాణంపై కలెక్టర్ ఆమోదం

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మునిసిపల్ వైస్‌చైర్మన్ హరిత ధనరాజ్‌పై అవిశ్వాస తీర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ నెల 3వ తేదీన కౌన్సిలర్ హరిత ధనరాజ్‌పై మెజారిటీ కౌన్సిలర్లు తమ అసమ్మతిని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం ప్రతిని అందజేసారు. కౌన్సిలర్ అందజేసిన అవిశ్వాసం తీర్మానంపై మార్చి 5వ తేదీ ఓటింగ్ తేదీగా జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

## మదన్‌బాబు ఆధ్వర్యంలో అన్నదానం

**సైదాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పి.సుధీర్‌కుమార్ జయంతి సందర్భంగా మలక్‌పేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆమిందాల మదన్‌బాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌బాబు మాట్లాడుతూ దివంగత సుధీర్‌కుమార్ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. పేదల హృదయాల్లో చిరస్మణీయుడిగా నిలిచిపోయారని అన్నారు.

## సఫాయి కర్మచారిల సంక్షేమానికి కృషి : కమిషనర్ బి.సత్యనారాయణ



సఫాయి కర్మచారిలకు సర్టిఫికేట్లను అందజేస్తున్న కమిషనర్ సత్యనారాయణ

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న సఫాయి కర్మచారిల సంక్షేమానికి కృషి చేస్తామని కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కోహెడ వార్డు కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నమస్తే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సఫాయి కర్మచారిలు విధులు నిర్వహించేటప్పుడు తప్పకుండా రక్షక పరికరాలు ధరించడంతోపాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి అనుబంధమైన నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పరిధిలోని పథకాలు, సబ్సిడీలు పొంది ఆర్థికంగా బలపడాలన్నారు. వారికి రావాల్సిన అన్ని సదుపాయాలు, హక్కులను కాపాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ హరీష్, సిబ్బంది భానుమతి, రోజా, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంగూడలో ఎల్ఇడి స్ట్రీల్ లైట్లు ప్రారంభం



స్ట్రీట్ లైట్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లు ప్రారంభించారు. గుర్రంగూడ పరిధిలోని సాగర్ రోడ్డు గుర్రంగూడ గేట్ ప్రధాన రహదారి నుండి రైస్‌మిల్ (శ్రీరాంనగర్ కాలనీ) వరకు ఎల్ఇడి విద్యుత్ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్లు లక్ష్మారెడ్డి, శంకర్‌లు వాటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రఘు, నాగేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా వాడుతున్న సిలిండర్ల స్వాధీనం



సిలిండర్లను స్వాధీనం చేసుకున్న ఎఎస్ఓ బాలరాజు తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, చిలుకానగర్, విజయపురికాలనీ, సరస్వతికాలనీ, బీరప్పగడ్డ తదితర ప్రాంతాల్లో గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లను వాణిజ్యపరంగా వాడుతున్న పలు సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ ఎఎస్ఓ వి.బాలరాజు, జూనియర్ అసిస్టెంట్ డి.కిరణ్‌కుమార్, ఎం.దినేష్, కె.స్వప్న తదితరులు పలు ప్రాంతాల్లో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. పలు హోటళ్లు, వాణిజ్య సముదాయాలు అనుమతికి విరుద్దంగా గృహాలకు ఉపయోగించే సిలిండర్లను వాడుతున్నారని, వీటిని పట్టుకుని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. టిఫిన్ సెంటర్లు, హోటల్స్, ఫుడ్‌కోర్టుల నుంచి మొత్తం 29 సిలిండర్లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిపై ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించినా...పాత లే-అవుట్లను మార్చినా చర్యలు తప్పవు



కుంట్లూర్‌లో అక్రమ లే-అవుట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో, తహశీల్దార్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అక్రమ లే-అవుట్లు చేసిన వారితో పాటు ప్రభుత్వ, భూదాన, వక్ఫ్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి హెచ్చరించారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామంలోని 174, 175, 176 సర్వేనెంబర్లలో వెలిసిన లే-అవుట్‌ను ఆయన బుధవారం తహశీల్దార్ రవీందర్‌దత్తుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరణి ద్వారా పాత గ్రామపంచాయతీ లే-అవుట్లలో తిరిగి పాసుపుస్తకాలను పొంది డీటీపీసీ అప్రూవల్, హెచ్ఎండీఏ అనుమతులతో లే-అవుట్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటివాటిని ఉపేక్షించేది లేదని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో అలాంటి లే-అవుట్లను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నట్లు వివరించారు. సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయాలకు కూడా లేఖలు రాస్తున్నామన్నారు. వాటిలో ప్లాట్లను కొనుగోలు చేసే పేద, మధ్యతరగతి ప్రజలు నష్టపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈక్రమంలో పాల గ్రామ పంచాయతీ లే-అవుట్లను మార్చి నిబంధనలను అతిక్రమించి తిరిగి లే-అవుట్లు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని, సదరు లే-అవుట్ల అనుమతులను రద్దుచేయడం జరుగుతుందని వివరించారు. అలాంటి వాటిపై ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## గుర్రంగూడకు నీటి సరఫరా ప్రారంభం



మంచి నీటి సరఫరాను ప్రారంభిస్తున్న శంకర్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ గ్రామానికి రాత్రి వేళలో కాకుండా ఉదయం, మధ్యాహ్నం వేళల్లో మంచి నీరు సరఫరా అయ్యేటట్లు వాటర్‌వర్క్స్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం గుర్రంగూడ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న జంక్షన్‌వద్ద కార్పొరేటర్ వాల్వ్ తిప్పి గ్రామానికి నీటిని విడుదల చేసి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో నీటి సరఫరా జరగడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ఈ సమస్యను అధికారుల దృష్టికి తేగా వారు స్పందించి ఉదయం, మధ్యాహ్న వేళల్లో నీటి సరఫరాకు సహకరించాలని తెలిపారు. ఈ మేరకు వారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి కృషి: కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** గడచిన నాలుగు సంవత్సరాల నుండి డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి స్పష్టం చేశారు. డివిజన్‌లోని ప్రగతి హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో రూ.10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం డివిజన్ పరిస్థితి నేడు ఏ విధంగా ఉందో ప్రజలకు అర్థం అయ్యిందని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేశామని చారి తెలిపారు. ఇంకా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. జిమ్‌ను నాణ్యతా ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్ రాజు, భాస్కర్, కృష్ణ, రాము, ధన్‌రాజ్, రామకృష్ణ, గోపాల్, భాస్కర్‌చారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డికి సత్కారం



సంకెపల్లి సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న మహమ్మద్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ బోర్డు సభ్యునిగా నియామకమైన సంకెపల్లి సుధీర్‌రెడ్డిని ఆర్కేపురం డివిజన్ నాయకులు బుధవారం పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్కే మహమ్మద్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఉన్నతమైన పదవులు మరిన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీ ష్టత కోసం పని చేసిన సుధీర్‌రెడ్డిపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పచెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాచారి, సోమేశ్వరరావు, ఎండి.హైమద్, రఫిక్‌బాబాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి: వక్కలంక

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా డిసిసి కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నాడు దిల్‌సుఖ్‌నగర్ కార్యలయములో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవాసమితి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్కలంక మాట్లాడుతూ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అవకాశాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు శ్రీనివాసరావు తీసుకువెళ్లాలని, అదేవిధంగా ఇదే విషయాన్ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి కూడా తీసుకు వెళ్లేందుకు శ్రీనివాసరావు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అవ్వ లక్ష్మీనరసింహారావు, ఆర్‌కే.దేశ్‌ముఖ్, మంత్రి సునీల్, సీనియర్ జర్నలిస్టు అక్కినేపల్లి పురుషోత్తమరావు దేవులపల్లి, అశోక్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.